


RNI NO. TELTEL/2018/76342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్
కామారెడ్డి
అదిలాబాద్

నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | ఆదివారం | 14-12-2025 | పేజీలు : 02 | వెల : 1.00


# సర్పంచ్ పీఠం ఎవరికి ...

# త్రిముఖ పోటీలో గెలిచేదెవరు....?



- ఒకరు అధికార పార్టీని నమ్ముకోగా..........
- మరొకరు కేంద్రంలో మా ప్రభుత్వం ఉందని.........
- మూడవ వ్యక్తి గతంలో చేసిన అభివృద్ధి పనులను నమ్ముకొని..........

## ఓటర్ల నాడీ ఎటువైపు.....? అయోమయంలో అభ్యర్థులు.....

**నిర్మల్/తానూర్, డిసెంబర్ ( లోకంతీరు ) :** మండల కేంద్రంలోని బోసి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోరు రోజు రోజుకు రసవత్తముగా మారుతుంది. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారోనని అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. ఈ గ్రామంలో 2000 పై చిలుకు ఓటర్లు ఉన్నారు. ఓటర్లు ఎటు వైపు మొగ్గు చూపుతారో అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు.ఒకరు రాజనీతిపరుడు , అపార అనుభవము కలిగిన వాడు.ఉత్తమ్ భలే రావు సతీమణి సర్పంచు అభ్యర్థిగా బరిలో ఉన్నారు. గతంలో జెడ్పిటిసి చేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం యొక్క అండదండలు ఇతనికి పుష్కలంగా ఉన్నాయి.మరొకరు కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వంను ఆదర్శంగా తీసుకుని ఓటర్లు దగ్గరకు చురుకుగా వెళుతున్నారు. ప్రస్తుతం సహకార సంఘం సొసైటీ ఉపాధ్యక్షుడుగా చేసిన అనుభవం ,గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే మనస్తత్వం అంతే కాకుండా ముధోల్ ఎమ్మెల్యే అండ దండలు పసల్ నాగనాథ్ సతీమణికి అనుకూలంగా మరే అవకాశం ఉంది. ఇక మూడవ వ్యక్తి శివరాత్రి (గుండ్ల)ఆనంద్ సతీమణి బరిలో ఉన్నారు.ఇతను తాజా మాజీ సర్పంచ్ గా చేసిన అభివృద్ధి పనులకు నమ్ముకొని ఓటర్లు దగ్గరకు చురుకుగా వెళు తున్నాడు.భోసి గ్రామస్తులు ఎటువైపు మొగ్గు చూపుతారో తెలియాలంటే బుధవారం వరకు ఎదురు చూడాల్సిందే....

# అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన ఆరట్టు ఉత్సవం



## భిక్ష కోసం వచ్చిన స్వాములకు స్వయంగా తన చేతులతో ఆహారం వడ్డించిన అర్బన్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ , డిసెంబర్ 13 ( లోకంతీరు ) :** నిజామాబాద్ నగరంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప పంభా ఆరట్టు మహోత్సవం ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ ఊరేగింపు అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై రఘునాథ చెరువు వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణలతో ఈ కార్యక్రమం శోభాయమానంగా ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభించి అధికారికంగా ఆరంభించారు. రఘునాథ చెరువు వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి సంప్రదాయబద్ధంగా అభిషేక పూజలు, స్నాన కార్యక్రమాలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అనంతరం అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో భక్తుల కోసం బిక్ష (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేయగా,



పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.....**
అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ధర్మం, భక్తి, క్రమశిక్షణను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.అలాగే రఘునాథ చెరువులో అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలు పూర్తైన అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని మళ్లీ ఊరేగింపుగా అయ్యప్ప స్వామి ఆలయానికి తీసుకువెళ్లారు.ఆలయంలో సాయంత్రం అయ్యప్ప స్వామికి సంప్రదాయబద్ధంగా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని , భజనలతో భక్తి పారవశ్యాన్ని చాటారు. కార్యక్రమం శాంతియుతంగా,విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ చైర్మన్ భక్తవత్సలం, అయ్యప్ప స్వాములు మంచాల జ్ఞానేందర్ గుప్తా, గజవాడ ఆగమయ్య, యాంసాని రవీందర్, నేతి శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ , మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోకంతీరు

RNI NO. TELTEL/2018/76342

నిజామాబాద్
కామారెడ్డి, ఆదిలాబాద్

పేజి-2

నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, జగిత్యాల్ | ఆదివారం | 14-12-2025 | పేజీలు : 02 | వెల : 1.00

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు చర్యలు

**శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు 1120 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు – పోలీస్ కమిషనర్ వెల్లడి**




**నిజామాబాద్ , డిసెంబర్ 13 ( లోకంతీరు ) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.రెండవ విడత నిజామాబాదు డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో బాగంగా సబ్ డివిజన్ పరిధిలో 8 మండలాలలో 162 గ్రామపంచాయతీలు , 1114 వార్డులలో , 2,40,715 మంది ఓటర్లు గలరు.ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది . ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో రెండు చెక్ పోస్ట్ లను ( యంచ , ఇందల్ వాయ్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. 59 సమస్యత్మక ప్రాంతాలలో పటిష్ట మైన నిఘా వ్యవస్థ ఏర్పాట్లు చేయడం జరిగింది. 31 ఎఫ్.ఎస్.టీ టీమ్స్ , 6 ఎస్. ఎస్. టీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.లిక్కర్ మొత్తం 4 కేసుల లో 166.33 లీటర్లు సీజ్ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 97,490/- గలదు.నిజామాబాదు డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తము 308 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది.నిజామాబాదు డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై 1 కేసు నమోదు చేయడం జరిగింది . సిరికొండ పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 11 మంది వద్ద గన్ లైసెన్లు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా 10 డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా 1 గన్ లైసెన్సులు బ్యాంకుకు సంబంధించినది గలవు.ఎవ్వరు కూడా ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదు, ఎవరైనా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించి నట్లయితే వారిపై 163 బి.ఎన్.ఎస్.ఎస్,. చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించిన ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టానాకలన్ గ్రామంలో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది.ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1120 మందిని సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# చైనా మాంజా తయారీ దారులకు హెచ్చరిక

**చైనా మాంజా వలన ఎవరైనా వ్యక్తులకు ప్రాణహాని కలిగితే వారిపై హత్యా నేరం క్రింద కేసు నమోదు చేయబడుతుంది : పోలీస్ కమిషనర్ వెల్లడి**








**నిజామాబాద్ , డిసెంబర్ 13 ( లోకంతీరు ) :** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని ప్రజలు చైనా మాంజ వాడ వద్దని దాని వాడకం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఈ చైనా మాంజా వలన ఎవరైనా వ్యక్తులకు ప్రాణహాని కలిగితే వారిపై హత్య నేరము క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుంది.కావున ఎవరైనా చైనా మాంజా నిలువ ఉంచిన , ఎవరైనా చైనా మాంజ తయారు చేసిన , ఎవరైనా చైనా మాంజా అమ్మిన లేదా అమ్మడానికి ఎవరైనా ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడును. కావున కొంతమంది ఇప్పటికే హైదరాబాదు నుండి నిజామాబాదుకు చైనా మాంజా తరలించినట్లు పోలీసులకు సమాచారం ఉన్నది. అట్టి చైనా మాంజా సంబంధిత పోలీస్ స్టేషన్ యందు అప్పగించగలరు లేదా కాల్చి వేయగలరు. ఎవరైనా బయటపడేసినట్లయితే ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉన్నది . ఎవరైనా ఇట్టి చైనా మాంజా విక్రయించిన , అట్టి మాంజాతో ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా అట్టి కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.కాబట్టి పైన తెలియజేయబడినటువంటి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా చైనా మాంజా నిలువ చేసిన , అమ్మిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడును. ఎవరి వద్దనైనా అట్టి చైనా మాంజా ఉన్నట్లయితే వారు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ యందు అప్పగించ గలరు. లేనియెడల చైనా మాంజా ఎవరైనా ఉపయోగిస్తున్నట్లు సమాచారం తెలిసినట్లయితే తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ నందు తెలియజేయగలరు లేదా డయల్ 100 కు కాల్ చేయగలరు. సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలు గోప్యముగా ఉంచబడును.

# రెండవ విడత పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**– కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**– డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అబ్జర్వర్**





**నిజామాబాద్, డిసెంబర్ 13 (లోకంతీరు):** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు.గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు ఈ నెల 14న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ డివిజన్ లోని ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండ, ఆర్మూర్ డివిజన్లోని జక్రాన్పల్లి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు.ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఇదిలాఉండగా, నిజామాబాద్, మాక్లూర్, మోపాల్ తదితర మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా, జిల్లాలో రెండవ విడతగా ఈ నెల 14న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో పోలింగ్, కౌంటింగ్ కోసం పక్కాగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవడం జరిగిందన్నారు. తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా 56 మంది సూక్ష్మ పరిశీలకులతో పాటు, 34 మంది జోనల్ అధికారులను నియమించి, అన్ని చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని, 61 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కాగా, రెండవ విడతలో మొత్తం 196 సర్పంచ్ స్థానాలకు గాను నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే నాటికే 38 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. మిగతా 158 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, 568 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వివరించారు.అదేవిధంగా మొత్తం వార్డు స్థానాలు 1760 ఉండగా, 5 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని, 674 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని, 1081 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 2634 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. రెండవ విడతలో మొత్తం 1476 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,38,838 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 1476 మంది ప్రిసైడింగ్ అధికారులను, 1937 మంది ఓపీవోలను నియమించామని అన్నారు. మొదటి విడత తరహాలోనే మలి విడత ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

# సోమవారము నాడు పోలీస్ ప్రజావాణి కార్యక్రమం వాయిదా : పోలీస్ కమీషనర్ వెల్లడి




**నిజామాబాద్ , డిసెంబర్ 13 ( లోకంతీరు ) :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తేదీ: 15-12-2025 ( సోమవారం ) నాడు పోలీస్ ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది.కావున ప్రజలందరూ ఇట్టి వాయిదాని తప్పనిసరి గమనించగలరు. మళ్లీ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం ఎప్పుడు నిర్వహించడం జరుగుతుంది అనే విషయాన్ని పత్రిక ప్రకటన ద్వారా తప్పనిసరి తెలియజేయడం జరుగుతుంది.